

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట


# విద్యకు సువర్ణాధ్యాయం..

**నాయకుడంటే హర్షవర్ధన్‌రెడ్డిలా ఉండాలి**

**పూర్తిగా పారదర్శకంగా బదిలీలు**

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21 ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యకు సువర్ణాధ్యాయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో పిఆర్‌టియు ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వానికి కృతజ్ఞత సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో మార్పుకోసం ప్రజలు ఓట్లు వేసిండ్రు అలాగే ప్రభుత్వంలో పనిచేసే ప్రతి ఒక్కరూ మార్పుకోరి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పూర్తిస్థాయిలో ఎవరి ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా పని చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా ఎప్పుడైనా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు తెలియజేయవచ్చని ఆయన చెప్పారు. సీఎం స్పష్టమైన ఆదేశాల మేరకు మొన్న జరిగిన పదోన్నతులు, బదిలీల విషయంలో ఎవరు కూడా బలవంతం చేయలేదని పూర్తిగా పారదర్శకంగా - మిగతా4లో..

# 27గేట్లు ఎత్తి..

# దిగువకు..



- జూరాలకు పోటెత్తిన వరద..
- డ్యాం వద్ద పెరిగిన సందర్శకుల తాకిడి
- ఆల్మట్టికి ఇన్‌లక్షా 25వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- నారాయణపూర్ నుంచి 25క్రస్ట్ గేట్ల ఎత్తి లక్షా45వేలు క్యూసెక్కులు విడుదల
- పరుగు పరగునా శ్రీశైలానికి కృష్ణమ్మ పరవళ్లు..

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21, ప్రభాతవార్త :** జూరాలకు ఎగువన కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో జూరాలకు వరద పోటెత్తింది. జూరాల జలాశయానికి ఎగువన, అటు కర్ణాటక లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. ఆదివారం సాయంత్రం లక్షా11వేల వేల క్యూసెక్కుల వరద డ్యాంకు చేరగా 27 గేట్లు ఎత్తి 84,238 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 6.805 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రా ల్లోని ఏడు యూనిట్లలో 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసా గింది. పవర్ హౌజ్‌కు 30,407 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు, ఎడమ కాలువ 870, కుడి కాలువకు 596 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 300, నెట్టెంపాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు. మొత్తం జూరాల నుంచి 1,19,253 క్యూసెక్కులు దిగువకు వదిలారు.

**సందర్శకుల తాకిడి..** ఉమ్మడి పాలమూరు వరప్రదాయినిగా కొనసాగుతున్న ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళను సంతరించుకున్నది. దీంతో ఉమ్మడి జిల్లా నుంచే కాకకుండా కర్ణాటక, ఆంధ్రా నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరవళ్లను చూసి తనివి తీరా ఆహ్లాదంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూరాల డ్యాం వద్ద పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శకులు రావడంతో డ్యాంపై వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో పోలీస్ అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీగా వరద చేరడంతో ఆల్మట్టి ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు లక్షా 25వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో ప్రాజెక్టు నుంచి 25గేట్లు ఎత్తి లక్షా 45వేల క్యూసెక్కులు దిగువకు వదిలారు. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 33.313టీఎంసీలు, కాగా ప్రస్తుతం 28.820టీఎంసీలుగా ఉన్నది.

**శ్రీశైలం కృష్ణమ్మ పరవళ్లు..** జూరాల నుంచి 27గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి 1,14,645 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 822.90 అడుగులు, 42.7386 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.



డ్యాం వద్ద సందర్శకుల తాకిడి




డ్యాం వద్ద ఏర్పడిన ట్రాఫిక్‌జామ్

# పరీక్షలన్నీ ప్రైవేటుకే..

- నిర్లక్ష్యానికి నిదర్శనంగా వనపర్తి జిల్లా దవాఖాన
- వైద్య పరీక్షలకు ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తున్న సిబ్బంది
- ల్యాబ్ టెక్నీషియన్‌ల నిర్వాకం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

**వనపర్తిటౌన్,జులై 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగు లకు భరోసా కల్పించాల్సిన బాధ్య త ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యు లపై వైద్య సిబ్బందిపై ఉంటుంది. కానీ వనపర్తి జిల్లా జనరల్ ఆసు పత్రిలో మాత్రం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా సాధారణ పరీక్షలు చేయించుకోవాలంటే కూడా ప్రైవేట్ ల్యాబ్ వైపు చూడాల్సిన దీన దుస్థితి ఏర్పడుతుంది. అంతేకా కుండా వైద్యులకు తెలియకుండా బయ టికి వెళుతున్న అత్యంత విలువైన బయాప్సీ శాంపిల్స్ కూడా ఏమాత్రం వైద్యులకు సమా చారం లేకుండా ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు స్వేచ్ఛగా జిల్లా ఆసుపత్రి నుంచి బయటికి తీసుకువెళుతున్నారు. అలాంటి సంఘటనే శనివారం జిల్లా జనరల్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి పట్టణా నికి చెందిన 50 సంవత్సరాల వయసు గల ఫరీదా బేగానికి గురువారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో వెంటనే తన కుమా రుడు జిల్లా జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించుకుని అదే రాత్రి ఇంటికి తీసుకొచ్చాడు. మరుసటిరోజు శుక్రవారం ఫరీదా బేగానికి మళ్లీ తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. స్కానింగ్ చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రైవేట్ స్కానింగ్ కేంద్రానికి రిఫర్ చేశారు. స్కానింగ్ రిపోర్టులో అపెండిక్స్ అని తేలడంతో అంతటితోనే ఆగ కుండా వైద్యులు వరుస క్రమం ప్రకారం మం గళవారం వరకు ఆగాలని అప్పుడు అపరేషన్ చేస్తామని వైద్యులు అంటుంటే రోగి మాత్రం విపరీతమైన కడుపునొప్పితో అల్లాడగా, సం బంధిత అధికారిని అడగగా వారు అప్పటి కప్పుడు సంబంధిత అధికారిని అడగగా వారు




ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వనపర్తి

వైద్యులు రోగిని ఆపరేషన్ రూమ్‌కు తరలించి అపెండిక్స్ అపరేషన్ చేశారు. అంతకుముందు రోగికి నిర్వహించాల్సిన వైద్య పరీక్షలు సైతం ప్రైవేట్‌లో చేయించుకోవాలని విదుల్లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ సంబంధిత రోగి కుమారుడికి సెలవిచ్చాడు. అవి కూడా ప్రైవేట్ లోనే చేయించుకున్నారు. కానీ అసలు తతంగం ఇక్కడే మొదలైంది. రోగికి ఆపరేషన్ చేసి తొలగించిన అపెండెక్స్ పేగు ప్రమాద భరితంగా మారి గడ్డల బయాప్సీ చేయించుకో వాల్సిన పరీక్షలు కూడా వైద్యులకు తెలియక పోవడంతో ఆసుపత్రి పర్యవేక్షణ పూర్తిగా పడకేసిందనే చెప్పాలి. బయాప్సికి పంపి పేగు ఎందుకు గడ్డలా మారిందని, క్యాన్సర్ ఇతర ప్రమాదకరమైన రోగమేదైనా ఉందా? అని తెల్సుకోవాల్సిన బయాప్సీని స్వేచ్ఛగా ప్రైవేట్ వ్యక్తులు తీసుకెళ్తుంటే, వాటిని ఆసు పత్రిలోని సిబ్బంది సహకరిస్తుంటే వైద్యులు ఎందుకు పట్టించుకోవడం లేదనేది అందరిలో కలుగుతున్న ప్రశ్న. వైద్యుల లెటర్‌గాని రెఫరల్ లెటర్ గాని లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగి పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు వచ్చి నమూనాలు సేకరిస్తుంటే ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ఏమి చేస్తున్నారో జిల్లా అధికారులు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా

# ముందస్తు చర్యలు..

- చెరువులు రిజర్వాయర్లు నిత్యం పర్యవేక్షించాలి
- కూలిపోయే శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వివరాలు అందించాలి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం నంబర్ 08542241165
- రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రిబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21 ప్రభాత వార్త :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టా లని జిల్లా కలెక్టర్ విజయంద్రిబోయి అధికా



టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

రులను ఆదేశించారు. ఆదివారం టెలికాన్ఫరె న్స్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, పంచాయ తీరాజ్, ఇరిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రెయిన్స్‌ల లో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండి ఉన్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు అధికారులకు సమాచారం - మిగతా4లో..

# పీఎం వైఫై యోజనా పథకం భేష్..

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**- న్యూ మైత్రినగర్‌లో జిల్లా కార్యాలయాన్ని ప్రారంభం**



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 21, ప్రభాతవార్త:** యువత పథకాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని న్యూ మైత్రి నగర్‌లో రోడ్ నెంబర్ 3లో పీఎం వైఫై యోజనా సేవలకు సంబంధించిన జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. యువత కేంద్రం, రాష్ట్ర పథకాలను ఉపయోగించుకుని - మిగతా4లో..

# పనులు చేసి చూపిస్తాం..

- వార్డుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- దోమలు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవాలి
- వార్డుల పర్యటనలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21, ప్రభాతవార్త:**మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సూచించారు. ఆదివారం ఆయన 5వ వార్డు ఏనుగొండ, రామకృష్ణ కాలనీ,11వ వార్డు బాలాజీనగ ర్‌లో ఎమ్మెల్యే యెన్నంతో కలిసి వార్డు పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత - మిగతా4లో..



వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

# రైతులకు సాగునీరు విడుదల..

- శంకర సముద్ర కుడి కల్వకు మోటార్ల ద్వారా నీళ్లు
- స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే



నీటికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**కొత్తకోట జులై 21 ప్రభాతవార్త :** శంకర సముద్ర కింద సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు సాగునీటిని విడుదల చేస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ శంకర సముద్ర రిజర్వాయర్ కూడి కాల్వకు మోటర్ల ద్వారా నీటిని విడుదల చేసే కార్యక్రమానికి ముఖ్య అథితులుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పూజలు నిర్వహించి స్విచ్ ఆన్ చేసి మోటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తకోట మండలం లోని నిర్వేన్, పాలెం, రామనంతపురం, కనిమెట్ట గ్రామాలకు కుడి కాల్వ ద్వారా సాగునీరు వెళ్లేదని అయితే శంకర సముద్ర రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడంతో కుడి కాల్వకు నీరు వెళ్లడం లేదని తెలిపారు. రైతుల కోసం నీటిని విడుదల చేసేందుకు ప్రత్యామ్నాయంగా బాహుబలి మోటర్లు ఏర్పాటు చేసి దాని - మిగతా4లో..

# బాధితులకు అండగా ఉంటా..

- పాత ఇండ్లలో నివసించరాదు
- పునరావాస కేంద్రాలకు తరలించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం
- హన్వాడ మండలం టంకర గ్రామంలో కూలిపోయిన ఇండ్ల పరిశీలన



కూలిపోయిన ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21 ప్రభాతవార్త :** గతకొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు హన్వాడ మండలం టంకర గ్రామంలో కూలి పోయిన ఇండ్లను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధితులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకుని పరామర్శించారు. ఎవరు కూడా పాత ఇండ్లలో నివసించరాదని, ఆపదలు చెప్పిరావని ఆయన ప్రజలను హెచ్చరించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచిం చారు. బాధితులకు అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. నిర్వాసితులను పునరావాస కేంద్రాలలో ఉంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ - మిగతా4లో..

# భూత్పూర్‌లో వర్షాలకు కూలిన ఇళ్లు..!!

**- మద్దిగట్ల,తాటికొండలలో ఘటన..**

**భూత్పూర్, జులై 21,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలో గడిచిన మూడ్రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని మద్దిగట్ల, తాటికొండ గ్రామాలలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. మద్దిగట్ల గ్రామానికి చెందిన బాదేపల్లి నాగయ్య పాత ఇల్లు వర్షానికి కూలి నేలమట్టమైంది. ఇదేవిధంగా మండలంలోని తాటికొండ గ్రామంలో చింతకాయల అనురాధ ఇల్లు కురుస్తున్న వర్షాలకు పాక్షికంగా దెబ్బతిందని మండల రెవెన్యూ అధికారి రాజు యు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఆర్ఐ, ఇతర సిబ్బంధిని వానలకు పాక్షికంగాను, పూర్తిగాను ధ్వంసమైన ఇళ్లను పరిశీలించేందుకు పంపించినట్లు ఎమ్మార్వో తెలిపారు.



మద్దిగట్లలో వర్షానికి నేలమట్టమైన నాగయ్య ఇల్లు



తాటికొండలో వర్షం వల్ల పాక్షికంగా కూలిపోయిన అనురాధ ఇల్లు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి

**మండల కార్యవర్గ సమావేశంలో సీనియర్ నాయకుడు రాజగోపాల్**

**ఇటిక్యాల జులై 21,ప్రభాతవార్త :** త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించి సత్తా చాటాలని అల్లంపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సీనియర్ బిజెపి నాయకులు రాజగోపాల్ కార్యకర్తలకు సూచించారు .ఆదివారం ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు .అనంతరం సీనియర్ నాయకులు రాజగోపాల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రవల్లి మండలంలో బిజెపి పార్టీకి మెజారిటీ ఇచ్చినందుకు నాయకులను కార్యకర్తలు అభినందించారు .అదేవిధంగా.త్వరలో జరగబోయే ఎన్నికలో బీజెపి గెలిచే విధంగా కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేర్వవేర్చడంలో ఆ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు .

ప్రతి కార్యకర్త వాటిపైన పోరాటం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని బిజెపి పార్టీ నుండి పోటీ చేసి గెలిచే విధంగా పోరాడాలని కార్యకర్తలకు వివరించారు .అంతేకాక ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా కొందండాపురం గ్రామంలోని వాల్మీకి మహర్షి గ్రహానికి పూలమాలలు వేశారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ,మండల బీజేవైఎం అధ్యక్షులు మహీంద్రా నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోవర్ధన్ మండల కార్యదర్శి నరేశ్, మహేశ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు నవీన్, హరి, పరుశరామ్, నరసింహ, వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరుశరామ్ రాముడు, నవీన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మండల బిజెపి కార్యవర్గ సభ్యులతో సీనియర్ నాయకులు రాజగోపాల్



వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి నాయకులు

## 2024 బదిలీ అయిన సెకండ్ గ్రేట్ టీచర్లను

# అందరిని వెంటనే రిలీవ్ చేయాలి:టిటియు

**గద్వాల్ జులై 21 ప్రభాతవార్త:** 2024 లో బదిలీ అయి ఇంకా కొత్త పాఠశాలలో చేరని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిటియు నాయకులు జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, ప్రతాప్‌లు డిమాండు చేశారు. 2013, 2015 బదిలీ అయి 9,10 సంవత్సరాల నుంచి అదే స్థానాల్లో కొనసాగుతూ కొందరు 13,14 సంవత్సరాల నుంచి మరికొందరు ఒకే స్థానంలో కొనసాగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2024 బదిలీలు కొత్త స్థానాలు పొందినప్పటికీ ఇప్పటివరకు, సగం మంది ఉపాధ్యాయులను మరి కొంతమందికి ఎల్పీసీ ఇవ్వకపోవడం రిలీవ్ చేయకపోవడం బదిలీ అయిన ఆనందం కూడా లేకుండా పోయిందన్నారు. తక్షణమే స్కూళ్లలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఎస్జీటీలు సెకండ్ గ్రేడ్ టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము అన్నారు. అవసరమైన సిబ్బంది కోసం వాలంటరీలని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. రిలీవ్ అయిన ఉపాధ్యాయులకు వెంటనే ఎల్‌పీసీ కూడా అందజేయవలసిందిగా కోరుతున్నాం అన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూల దృష్టిలో తో ఆలోచించాలని కోరుతున్నాం అన్నారు. అనధికార ఉపాధ్యాయ రేషన్లైజేషన్ వ్యతిరేకిస్తున్నాము అన్నారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.బుచ్చన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండాపురం ప్రతాప్, పాలవై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుచ్చన్న

## ఘనంగా గోరింటాకు పండగ



**మక్తల్ టౌన్,జులై 21 ప్రభాతవార్త :** శ్రీ నల్లజానమ్మ దేవాలయంలో ఘనంగా గోరింటాకు పండగ జరుపుకున్నారు. భవసార క్షత్రియ మహిళలు ఈ పండగ విశిష్టత గురించి భవసార్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ నౌలే రంజన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ మెహందీ పండగ మహిళలు ఎక్కువగా జరుపుకుంటారని తెలిపారు. గోరింటాకు పండగ అంటే గోరింటాకు ఎలా పుట్టింది అంటే గౌరీ అమ్మవారు రక్తపు బొట్టు నుంచి ఈ గోరింటాకు చెట్టు పుట్టిందని గోరింటాకు అంటే ఖచ్చితంగా మహిళలు పెట్టుకోవడం సంప్రదాయమన్నారు. కార్యక్రమంలో భవసార సమాజ్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్రకార్, విజయలక్ష్మి, సెక్రెటరీ నౌలే అనసూయ, కోశాధికారి సరిత, జాయింట్ సెక్రెటరీ నిమ్కర్ మాధురి, కమిటి మహిళలు బాసూత్కర్ లక్ష్మీ,బొడికె పద్మ, డగే విజయలక్ష్మి, అనిత, అరుంధతి, బొడికే మాధురి, అషు, రేణుకబాయి, రంగ్దళ్ గాయత్రి పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ ప్రతిభ అవార్డు అందుకున్న ఎ.రవికుమార్

**మక్తల్ టౌన్,జులై 21 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో శనివారం రాత్రి నిర్వహించిన డిస్ట్రిక్ట్ 320ఎ ప్రతిభ అవార్డు కార్యక్రమాన్ని పురస్కరించుకుని లయన్ డిస్టిక్ 320ఎ గవర్నర్ లయన్ హరి నారాయణబట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డుల్లో భాగంగా ఇన్నర్ క్యాబినెట్ ఎక్సలెంట్ అడిషనల్ క్యాబినెట్ ట్రెజరర్ రూరల్ ఏరియాలో అత్యుత్తమ సేవలకుగాను అవార్డును అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సభ్యులు లయన్ ఎ. రవికుమార్ ఈ అవార్డుకు నామినేట్ చేసిన గవర్నర్‌కు అవార్డు కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్

# త్యాగం, కృషి కొనసాగించాలి



**ఉట్కూర్,జులై 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్‌లో సిపిఐ (ఎంఎల్) మాసలైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ పార్టీ రాష్ట్ర నాయకులు అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు (ఏఐపికెఎస్) కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఈనెల 17న ఖమ్మం రైలు ప్రమాదంలో అకాల మరణం చెందారు. 50 ఏళ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని మరణం పార్టీకి ప్రజలకు తీరని లోటు ఏర్పడింది. కేంద్రం కమిటి నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అకాల మృతికి పార్టీ నాయకులు పొర్ల నరసింహ అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు. హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పుష్పగుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సభ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సభలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి ఎ.సలీమ్, ఏఐపికెఎస్ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి. వెంకట్‌రెడ్డి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికెఎంఎస్ మండల కార్యదర్శి కె. మల్లేష్, లౌట్ తదితరులు ఉన్నారు.

# భవిష్యత్తు మనదే ఎవరు ఆధైర్యపడొద్దు..

**త్వరలో జరిగే కేటీఆర్ సభను గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి**

**గట్టు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమైన జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల జులై 21 ప్రభాతవార్త:** పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని, భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఆదివారం గట్టు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ త్వరలో గద్వాల్ నియోజకవర్గంలో జరిగే కేటీఆర్ సభను గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఏక్కడ ఏ ఆపద వచ్చినా, నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం బాసు హనుమంతు నాయుడుని వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, వెంకటేశ్, ఎల్లందొడ్డి రాజు నాయుడు, తుమ్మలపల్లి మద్దిలేటి , బోయాల గూడెం నాగరాజు, తుమ్మల చెరువు గట్టన్న, రాయపురం వీరేశ్, కంగారు తిమ్మప్ప, మల్లంపల్లి లక్ష్మన్న, మాచర్ల లోకేశ్, సద్దల ఆంజనేయులు, గట్టు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గట్టు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న హన్మంతు నాయుడు

## వస్త్ర దుకాణం ప్రారంభించిన విరక్తమఠాధిపతి



**మక్తల్ టౌన్,జులై 21 ప్రభాతవార్త :** పట్టణంలోని నేరెడుగం నివాసి అయిన శివకుమార్ ఆదిత్య క్లాత్ స్టోర్స్ వస్త్ర దుకాణాన్ని విరక్తమఠ పీఠాధిపతి శ్రీ సిద్ధలింగ స్వాములవారు ప్రారంభించారు. స్వామివారితో పాటు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బి. కొండయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. సిద్ధలింగ స్వాములవారు వస్త్ర దుకాణాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, కల్లూరి నాగప్ప, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యేకు సన్మానం



**గద్వాల జులై 21 ప్రభాతవార్త:** రాయచూరు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కర్ణాటక రాష్ట్రమంత్రి బో సురాజు కుమారుడు, రవి బోస్ రాజ్ గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని ఘనంగా సన్మా నం చేశారు. ఇటీవలే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ లో చేరిన శుభ సందర్భంగా రాయచూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి బోస్ రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయచూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రూడా సభ్యులు దత్తు, ప్రతిభారెడ్డి, శాలం కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

**ఆత్మకూర్ జులై 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆదివారం రోజు ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమ్మిళిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతుల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో చూపులేని వారికి సాంకేతిక రంగంలో పోటీపడే విధంగా సమ్మిళిత ఫౌండేషన్ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహించే గాండ్ల శివకుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని పట్టణంలోని అంధులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని సాంకేతిక రంగంలో పోటీ పడాల్పిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు అశ్విని కుమార్, గడ్డమీద శ్రీనివాసులు, రామకృష్ణ, తబస్సు తదితరులతో పాటుగా నిర్వాహకులు పలువురు పట్టణానికి చెందిన యువకులు పాల్గొన్నారు.




ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

## గొప్ప మనసు చాటుకున్న అభిమన్యురెడ్డి

**ఆలయ ప్రాంగణంలో మిని ఫంక్షన్ హాల్ ఏర్పాటు**



**బాలానగర్,జులై 21 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ యువనేత, సామాజికవేత్త చించోడు అభిమన్యురెడ్డి తన గొప్ప మనసును చాటుకున్నారు. బాలానగర్ మండలం నేరెళ్లపల్లి గ్రామం శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో మిని ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయించారు. ఆలయ నిర్వాహకులు చేసిన విజ్ఞప్తి మేరకు అభిమన్యురెడ్డి స్పందించి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువచేసే మిని ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసి దేవాలయానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జగత్‌ప్రకాష్, జమీర్‌పాషా, నర్సింలు, భీమయ్య, చంద్రయ్య, బాలకిషన్, ఆంజనేయులు, అంజి, శ్రీను, కృష్ణయ్య, అంజయ్య, యాదయ్య, రాములు, లింగ్య తదితర గ్రామస్తులు అభిమన్యురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ దేవాలయానికి

# భజన ఇన్స్ట్రుమెంట్స్ అందజేత

**బాలానగర్, జులై 21 ప్రభాతవార్త :** బాలానగర్ అమ్మపల్లి గ్రామానికి చెందిన పుట్టల జంగయ్య యాదవ్ కుమారుడు మహేష్ యాదవ్ ఉదారత్వంతో బాలానగర్ ఆంజనేయస్వామి దేవాలయానికి భజన ఇన్స్ట్రుమెంట్స్‌ను అందజేసినట్లు తెలిపారు. ఆదివారం ఈ మేరకు గురు పౌర్ణమిని పురస్కరించుకుని రూ 50 వేలతో ఆంప్లీ ప్లేయర్, నాలుగు మైక్‌సెట్‌లు రెండు పుంగలు తదితర భజన ఇన్స్ట్రుమెంట్స్‌ను బాలానగర్ భజన కమిటి సభ్యులకు హనువాన్ దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దాతలను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భజన కమిటి సభ్యులు, యువకులు పెద్దలు పాల్గొన్నారు.



# జూరాల వద్ద పెరుగుతున్న సందర్శకుల తాకిడి

## రక్షణ ఏర్పాట్లు శూన్యం..

**ఆత్మకూర్ జులై 21 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని ప్రదర్శించు జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మ పరుగులు పెడుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు వద్దకు సందర్శకుల తాకిడి క్రమేపి పెరుగుతుంది. సందర్శకుల తాకిడి పెరుగుతున్నప్పటికీ స్థానికి అధికారులు మాత్రం సందర్శకుల కోసం రక్షణ ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని పలువురు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం కూడా ప్రదర్శన జూరాల ప్రాజెక్టు వద్ద వివిధ దగ్గర ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నప్పటికి అధికారులు మాత్రం నివారణ చర్యలు చేపట్టకపోవడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న ఏకదాటి వర్షాలు అంతేకాకుండా అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుండి జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీరు చేరుతున్న సందర్భంగా ఆదివారం రోజు ప్రాజెక్టుకు 17 గేట్లు ఎత్తి దాదాపు లక్షకి విశాఖపట్నం నీటిని విడుదల చేయడంతో సందర్శకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కాని స్పందించి జూరాల ప్రాజెక్టు వద్దకు వస్తున్న సందర్శకుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



రక్షణ ఏర్పాట్లు లేకపోయినా ప్రాజెక్టు వద్ద యువకుల సందడి

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**బాలానగర్,జులై 21 ప్రభాతవార్త :** బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దాయపల్లి లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘ సభ్యులు కేక్ కట్ చేయించి లక్ష్మయ్యను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# భూత్పూర్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు..!!

**- భక్తులతో కిటకిటలాడిన సాయి మందిరాలు..**

**భూత్పూర్, జులై 21,ప్రభాతవార్త :** గురుపౌర్ణమి సందర్భంగా గురుపూజ దినోత్సవాన్ని,గురుపౌర్ణమి వేడుకల్ని ఆదివారం భూత్పూర్‌లో భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లోని సాయి మంది రాలు భక్తులతో కిటకిటలాడాయి.భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ రెండో వార్డు శేరుపల్లి(బి)లో కొలువుధీరిన విశ్వసాయి మందిరం, ఏడోవార్డు రాజీవ్ స్వగృహకు సమీపంలో కొలువైన సాయి సచ్ఛితానంద ఆశ్రమ నిలయాలలో భక్తుల కోలాహలం నెలకొంది.ఆయా ఆలయాల్లో సాయి భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.శేరుపల్లి(బి)లో ఉన్న విశ్వసాయి మందిరానికి ఆలయ ధర్మకర్తలు సుధా వెంకటకృష్ణారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదే ఆలయానికి భూత్పూర్ మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ దంపతులు,భూత్పూర్ పట్టణానికి చెందిన ఠాగూర్ మెమోరియల్ స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థులు వచ్చి విశ్వసాయికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఇదే విధంగా పాల్‌కొండ శివారులో ఉన్న సాయి సచ్చితానంద ఆలయానికి కూడా భక్తులు పోటెత్తారు.



పత్యేక పూజలో పాల్గొన్న ఠాగూర్ స్కూల్ విద్యార్థులు



పూజలో పాల్గొన్న మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌గౌడ్ దంపతులు

## ఫోన్‌కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జులై 21 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని ఉన్న ఇందిరా కాలనీవాసులకు ఎర్రగట్టుకుంటా వల్ల తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్‌కు వెంటనే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులకు ఆయన పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు జనావాసంలలోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. మున్సిపల్ చైర్మన్ పుట్టపాకాల మహేష్‌కు సూచించారు. గత పాలకులు చేసిన పనులకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుంట వల్ల ఎవరికి ఇబ్బందులు రాకుండా చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యే తో వాపోయారు. ప్రస్తుతం కుంటలు నీళ్లు ఉన్నాయని వర్షాలు ఆగిన తర్వాత అందుకు కావలసిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లీ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, బొంబాయి మన్నెంకొండ, కాలనీవాసులు ,కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## ప్రసూతి ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జులై 21 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని (ఎంసిహెచ్) ప్రసూతి ఆసుపత్రిని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు, గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ప్రాముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో ఉన్న సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## రైతుభీమా పథకం ప్రతి రైతన్నకు మేలు

**మాగనూరు, జులై 21 ప్రభాతవార్త :** మండల వ్యవసాయ అధికారి ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతు భీమా అందరు రైతులు చేయించుకోవాలని అందుకు కావలసిన అంశాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందని, కొత్త పట్టదారు రైతులకు జూన్ 28 వరకు పట్టాపాబుక్ వచ్చిన వారికి ఇంతవరకు కూడా రైతు భీమా చేసుకోకపోయిన రైతులు మాత్రమే రైతుభీమా చేసుకోవాలని తెలిపారు. గతంలో భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు ఆధార్‌లో లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు జులై 30వ తేదీ అన్నారు. కొత్తగ పాస్‌బుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు భీమ దరఖాస్తు చేసుకోవాలన్నారు. **కావాల్సిన ధృవపత్రాలలో...** దరఖాస్తు, రైతు పట్టాదారు పాస్‌బుక్ లేదా తహసిల్దార్‌తో డిజిటల్ సంతకం అయినా డిస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, నామిని మైనర్ అయితే అప్పాయింటి మేజర్ అయి ఉండాలి వీరిద్దరివి ఆధార్‌కార్డు జిరాక్స్‌లు ఏఈఓ సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలన్నారు. ఆగస్టు 14, 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈరైతుభీమాకు అర్హులు. ఆధార్‌కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా చేసుకోవాలన్నారు.

## పేద విద్యార్థి చదువులకు ఆర్థిక సహాయం

**అమరచింత జులై 21 ప్రభాతవార్త :** ప్రముఖ గద్వాల్ చేనేత వస్త్రాల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు పేద విద్యార్థి చదువులకు ఆర్థిక సాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. మదనాపురం మండలం బొగ్గులోని తాండకు చెందిన శ్రీను నాయక్ కుమార్తె గౌరీ మణిపూర్ రాష్ట్రంలో ఎన్ఐటిఐ సివిల్ ఇంజనీరు సీటు సాధించింది. అమ్మాయి తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించిన స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న అమరచింత పట్టణానికి చెందిన గద్వాల్ చేనేత వస్త్రాల వ్యాపారస్తులు మహంకాళి శ్రీనివాసులు పై చదువులకు ఆర్థిక సహాయం అందించారు. పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం అందించిన మహంకాళి శ్రీనివాసులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మహంకాళి విష్ణు, తెలుగు తిరుమలేష్, ఒగ్గు రామలింగం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పేద విద్యార్థి చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్న అమరచింత పట్టణానికి చెందిన మహంకాళి శ్రీనివాసులు

## ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు

**పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి**




కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 21 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్లికార్జున్ ఖర్గే ప్రజలకు సేవలు చేస్తూ దేశంలోనే అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారని, ఆయన జీవితం తమకు ఆదర్శమని అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మల్లికార్జున్ నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు బెక్కరి అనిత, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, వయాజ్, అవేజ్, రాములుయాదవ్, నాగరాజు, గులాం జహీర్, పీర్ సాదిక్, అలీమ్, ముజీబ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, జులై 21 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వెంకట్రావ్ పేట ఎల్లయ్య మృతి చెందారు. మృతుడి కుటుంబానికి కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు రూ.10వేలు, కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.8వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటామ న్నా రు. కార్యక్రమంలో తిర్మన్ దాస్ నాగరాజుగౌడ్, మల్లయ్య, కదారి రవీందర్ తదితరులు ఉన్నారు.



# దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించాలి

**గద్వాల జులై 21 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు కల్పించాలని, వసతి గృహా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ మాట్లాడుతూ బీసీ వసతి గృహాలకు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు ప్రారంభించిన తర్వాత విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వల్ల సకాలంలో మీసే కేంద్రాలలో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తు చేయడం ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రవేశాలు కల్పించలేమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో చింతలపేటలో ఉన్న బీసీ బాలుర వసతి గృహ ప్రవేశాల కోసం ఇంకా 160 మంది విద్యార్థులు బాలికల వసతి గృహానికి 150 మందికి పైగా విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అడ్మిషన్లు లేక వసతి గృహాల చుట్టూనే తిరుగుతున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశాలు కల్పించలేమని జిల్లా సంక్షేమ అధికారులు చెబుతున్నారని దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. బీసీ బాలుర వసతి గృహంలో ప్రవేశాలు ఇవ్వలేని వారికిప్రత్యామ్నయంగా చింతలపేటలోని ఆనంద నిలయం, ఎస్సీ ఎ., గంజిపేటలో ఉన్న ఎస్సీ బి వసతి గృహాలలో ప్రవేశాలు కల్పించాలని కోరారు. అదే విధంగా బీసీ బాలికల వసతి గృహాలలో ప్రవేశాలు లేని విద్యార్థినిలకు గద్వాల పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదనం వసతి గృహంలో ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. వసతి గృహాలలో ప్రవేశాలు లభించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులను వారి తల్లిదండ్రులు వ్యవసాయ పొలాలకు పంపడం లేదా వలసలకు తీసుకెళ్లడం వంటి చర్యలు జరుగుతాయని దీని వల్ల విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపివేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బాలికల బాలుర కళాశాల వసతి గృహాలు సైతం పూర్తిగా శిథిలావస్తకు చేరాయని దరఖాస్తు చేసుకున్న ప్రవేశాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలకు తక్షణమే నూతన భవనాలు నిర్మించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు కల్పించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ప్రవేశాల విధానాన్ని రద్దు చేసి వారికి కూడా ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తులు స్వీకరించాలని ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు మరుగు దొడ్లు లేక బహిర్భూమికి బయటకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఎస్సీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు పొందే విధంగా మిగతా వసతి గృహ సమస్యలు కూడా పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శివకుమార్, చరణ్ రవి, తేజ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘం ప్రతినిధులు

## కలెక్టర్ ఆదేశాలతో డిఎస్పీ విచారణ

**ఆత్మకూర్ జులై 21 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ముస్లింలకు చెందిన కబర్థన్లో ఆక్రమణలకు గురయ్యారు. అంటూ పట్టణానికి చెందిన పలువురు ముస్లిం మత పెద్దలు జిల్లా కలెక్టర్ కు శనివారం రోజు ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి డిఎస్పీ వెంకటెశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం రోజు విచారణ చేపట్టారు. పట్టణంలోని కొత్తకోట రహదారి వైపు వెళ్లే కుడివైపు భాగంలో గత కొన్ని సంవత్సరాలుగా ముస్లింలకు చెందిన కబ్రిస్తాన్ స్థలం ఆక్రమణకు గురవుతుందంటూ పలువురు ముస్లిం మత పెద్దలు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లుగా ముస్లిం మత పెద్దలు తెలిపారు. డిఎస్పీ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని సందర్శించి ఏ మతానికి చెందిన వారిదైనా సరే కబ్రిస్తాన్ విషయంలో గానీ ఎవరూ కూడా ఆక్రమాలకు పాల్పకూ దదని ఒక వేళ తమ విచారణలో అక్రమాలకు పాల్పడ నట్టుగా రుజువైన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. పట్టణంలో శాంతిభద్రతలకు విగాథం కలిగించకుండా శాంతి సామర్థ్యాలు నిలపేందుకు ప్రతి ఒక్కరూ అన్ని వర్గాల వారు కూడా సమయమనం పాటించి పోలీసు వారికి సహకారం అందించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముస్లిం మత పెద్దలు ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిస్తున్నామని ఇప్పటికే జెసిబి డ్రైవర్స్ కేసు నమోదు చేసినట్లుగా డిఎస్పీ తెలిపారు. డిఎస్పీ వెంబడి ఆత్మకూరు సీఐ శివకుమార్ ,ఎస్సై నరేందర్, పోలీసు సిబ్బంది పట్టణానికి ఏదైనా పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



ఆత్మకూరులోని కబ్రిస్తాన్ వద్ద విచారణ నిర్వహిస్తున్న వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు

### కొత్త జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి బ్యాక్ లాక్ పోస్టులను

## భర్తీ చేయాలి:సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**కొత్తకోట జులై 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యోగాలు ఖాళీలు భర్తీ వెంటనే చేపట్టాలని నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించాలని బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకోట మండల కేంద్రంలో నివేదిత హైస్కూల్ లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలను మొదటగా భర్తీ చేయాలని కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ఋణమాఫీ 2 లక్షలు వెంటనే రైతు ఖాతాలో జయచేయాలని రైతులు ఋణమాఫీ పొందలేక పోతున్నారని రైతు ఋణమాఫీ కంటి తుడుపుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన కోరారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ లో నీళ్ల నిధులు నియామకాలు దక్కుతాయి అని ప్రజలు ఆకాంక్షించారు కానీ నీళ్ల ప్రజలకు చేరలేదని నిధులతో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఉద్యోగ నియామకాలు పూర్తి చేయలేదని ప్రజలు ఆశించిన దానికి భిన్నంగా జరగడంతో నిరుద్యోగం అధికమైందని చెప్పారు. వ్యవసాయన్ని నిర్లక్ష్యం చేయడం సబబు కాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, బొబ్బిలి నిక్సన్, ఆర్ ఎన్ రమేష్, మండ్ల రాజు, బాల్యానాయక్, ఎస్ రాజు, వెంకటేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## కాలనీ వాసులకు తప్పని రోడ్డు కష్టాలు..

### మరమ్మతులకై అభ్యర్థించినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**మక్తల్ టౌన్, జులై 21 ప్రభాతవార్త :** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో ఎల్లమ్మకుంట చర్చి వెనకాల ఉన్న కాలనీ వాసుల రోడ్డు కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. గత ఏప్రిల్ 9న మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు కొందరు రోడ్డు మరమ్మతులకై వినతి పత్రం ఇస్తే మొరపెట్టుకున్నా కాలనీ వైపు చూసిన అధికారి లేరని ఆదివారం ఒక ప్రకటనలో కాలనీవాసులు తెలిపారు. పేరుకే వార్డు ఆఫీసర్ ఉన్నా కానీ కనీసం కాలనీవైపు చూడలేదని, చర్చి వెనకాల కాలనీ అని చెబితే అదెక్కడ అనే దౌర్భాగ్యం దాపురించిందని, కాలనీ వాసులకు నిత్య పోరాటమే గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటులోనూ ఇదే తతంగం. మిషన్ భగీరథ కుళాయిలు ఏర్పాటు చేసే విషయంలోనూ ఇదే తతంగమని వారు ఆవేదన చెందుతున్నారు. వార్డు కౌన్సిలర్‌కు సమస్యను తెలిపిన వారి మాట కూడా అధికారులు పెడచెవిన పెడుతున్నారని వారు తెలిపరు. పందులతో, బురదతో కాలనీ అస్తవ్యస్తంగా ఉందని దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి తమకు నడిచేందుకు రోడ్లపై చెట్లు తొలగించి మొరంతోనైనా రోడ్డు ఏర్పాటు చేసి తాత్కాలికంగా మర్మతులు చేయాలని వారు కోరారు.



బురదమయంగా రోడ్డు

## సామాజిక సేవలతోనే సంతృప్తి...

### - కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, జులై 21 ప్రభాతవార్త:** మనం సంపాదించిన దాంట్లో కొంతైన సామాజిక సేవకు ఖర్చు పెడితే ఎందరో పేద ప్రజలకు ఆసరాగా ఉంటుందని, సామాజిక సేవలోనే తృప్తి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం ఆదివారం 3వ రోజుకు చేరుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేయించుకుంటున్న వారితో మాట్లాడి వారికి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఈ నెల 27 కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటికి కావాల్సిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో అనిల్‌గౌడ్, దళపతిగౌడ్, రచ్చ శ్రీరాములు, పంతులనాయక్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, రమేష్‌నాయక్, కొండలుయాదవ్, శివ, సలీం, అభినవ్‌రెడ్డి, యూసుఫ్‌బాబా, గణేష్, శ్రీపతి, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



వైద్య శిబిరాన్ని తిలకిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..!!



**భూత్పూర్, జులై 21, ప్రభాతవార్త :** భూత్పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ 2009-10వ బ్యాచికి చెందిన విద్యార్థిని విద్యార్థులందరూ ఆదివారం తాము చదివిన పాఠశాల భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో కలుసుకున్నారు. పదిహేను సంవత్సరాల క్రితం టెన్త్ చదివిన విద్యార్థిని విద్యార్థులు అంద రూ కలిసి పాఠశాలలో పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. ఈ బ్యాచికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు వామన్ కుమార్, రవి, క్రిష్ణ, జగదీష్, రామారావు, వసంతకు మార్, ఆనంద్, శ్రీదేవి తదితరులు హాజరై తమ పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రత్యేక ప్రార్థనలు



**మక్తల్, జులై 21 ప్రభాతవార్త :** పట్టణంలోని జానంపేట వీధిలో మొహరం వేడుకల సందర్భంగా మౌలాలి పీర్ల చావిడి వద్ద మక్తల్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పి.నరసింహగౌడ్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దట్టీలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, జుట్ల శంకర్, చందపూర్ అశోక్‌గౌడ్, అమృత్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఆత్మకూరులో కొలువుతీరిన కొడీ పీర్లు



**ఆత్మకూర్ జులై 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోజు కొడి పీర్లు కొలువుదిరాయి. పట్ట ణానికి చెందిన మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రా జా వీధిలో కొడి పీర్లను ప్రతిష్టించారు. ఈ నెల 25వ తేదీ నుం డి పీర్ల ఉత్సవాలు ప్రారంభమై 29 వ తేదీన మొహరం వేడు కలు జరగనున్నట్లుగా కొడి పీర్ల ప్రతిష్టాపకులు విలేకరులకు తెలిపారు. ఆదివారం రోజు కొలువుదీరిన కొడి పీర్లకు పట్టణం లోని పలువురు ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొహరం పండుగ సందర్భంగా ఆత్మకూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయా ల్సిందిగా ముస్లిం మత పెద్దలు విజ్ఞప్తి చేశారు.

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూగ జీవి బలి



**కొత్తకోట జులై 21 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో 14వ వార్డు ఆవరణలో మదనపురం రోడ్డుకు పక్కల ఉన్న ట్రా న్స్ఫార్మర్ కి ఎలాంటి కంచె లేకపోవడంతో మూగజీవి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. గతంలో దీని గురించి ఏఈకి ఎన్నో మార్లు రైతులు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా గాలికి వదిలేసినట్లు రైతులు తెలిపారు. ఈ సంఘటనలో ఒక పేద రైతుకు సంబంధించి గేదె చనిపోవడం ద్వారా జీవనోపాది కోల్పోవడం జరిగిందని రైతు కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి కారణం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కాబట్టి తక్షణమే ఆ పేద రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరారు. అదేవిధంగా ట్రాన్స్ఫర్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## పీఎం వైఫై యోజనా పథకం భేష్..

**మొదటి పేజీ తరువాయి భాగం..**



రాణించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం వైఫై యోజన పథకం క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ చేయడం సంతోషమన్నారు. అనంతరం పీఎం వైఫై యోజనా భారత దేశ ఓనర్ సౌరభ్ సింగ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో డిజిటల్ సేవలను తీసుకెళ్లేందుకు పథకం చాలా ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో యువత ఆర్థికంగా ఎదగడానికి పీడీవోలు ఉపయోగపడ్తాయన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అగ్రిగేటర్ రమేశ్ గౌడ్ మాట్లాడుతై వైఫై రేంజ్ ఆధారంగా 100మీటర్లు, 300మీటర్లు, 600మీటర్లు ఉంటుందని, నెలకు రూ.100 చెల్లించడవ ద్వారా వినియోగదారుడికి 100జీబీ డాటా వస్తుందన్నారు. పథకం చలా బాగుందని యువత, మహిళా సంఘాలు, పాఠశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లో ఉపయోగపడుతుందన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 949473309, 7309876406 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్, కాలనీవాసులు శ్యాంసుదర్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

## పనులు చేసి చూపిస్తాం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రభుత్వంలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల అభివృద్ధికి నోచుకోలేదని తమ హయాంలో పనులు చేసి చూపిస్తామన్నారు. ఎక్కడా కూడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. నిత్యం వార్డుల్లో సందర్శిస్తూ సమస్యలపై ఆరా తీస్తూ సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందుంచుతామన్నారు. విద్యా, వైద్యం మౌలిక వసతలు కల్పినకు పెద్ద పీట వేస్తామన్నారు. పట్టణంలో వందశాంత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ మేరకు నిధులు మంజూరు చేయించి పనులు టెండర్ల దశలో ఉన్నాయన్నారు. ఆయన వెంట కోరమోని వనజ, వెంకటయ్య, రామస్వామి,రమేశ్,సనాతన బాలస్వామి, అశోక్, సందీప్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

**మహబూబ్‌నగర్, జూలై 21, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని న్యూ మైత్రి నగర్‌లో రోడ్ నెంబర్ 3లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం కాలనీలో పీఎం వైఫై కార్యాలయం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసి కాలనీవాసులు సమస్యలను వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో గుంగలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని వినతిలో పేర్కొన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సీసీరోడ్ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యాక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు విడుదల..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ద్వారా కుడి కాల్వకు నీటిని ఎత్తిపోస్తున్నామని తెలిపారు. అందుకు మోటర్ల మరమ్మత్తులకు 5 లక్షలు కేటాయించి మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. ఈ కాల్వ కింద సాగయ్యే ప్రతి ఎకరాకు నీటిని అందించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే శంకర సముద్ర రిజర్వాయర్ పనులతో పాటు నిర్వాసితుల సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడడం జరిగిందని త్వరలో పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మైబు, కోటేశ్వర్ రెడ్డి, పెంటన్న, బాలరాజు యాదవ్, గుంత రమణ, రామకృష్ణ, పగ్గాల రాములు, మాసన్న, సంద రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటా..

**మొదటి పేజీ తరువాయి భాగం..**



సహకారంతో నిర్వాసితులకు వంట పాత్రలు, వంట సామాగ్రి, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సంస్థ ఎక్కడైతే ప్రజల బాధలు, కష్టాలు, సమస్యలు ఉంటాయో అక్కడ ప్రత్యక్షం అయ్యి వారికి సహాయం చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ కిష్ట్యానాయక్, నయాబ్ తహసిల్దార్ ఖలీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు నవనీత నర్సింహులు, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, మేనేజర్ నర్సింహులు, బుద్దారం సుధాకర్‌రెడ్డి, వేముల కృష్ణయ్య, వెంకటయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తకోటలో గురుపౌర్ణమి వేడుకలు

**పూజలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే**

**కొత్తకోట జులై 21 ప్రభాతవార్త :** కొత్తకోట సంకల్ప సిద్ధి సాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు సాయిబాబా మూలవిరాట్టుకు పంచ నదీ జలాలతో, పంచామృతాలతో, పంచ వర్ణాలతో అభిషేకం జరిగింది. అనంతరం సహస్ర పుష్పార్చన, నిరాజన మంత్రపుష్పార్చనలు జరిపారు. అలంకరణ, హారతీ నివేదన అనంతరం స్వామి వారి స్పర్శ దర్శనం, మహా మంగళ హారతి, ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ జరిగింది. పల్లకి సేవ, శేజ హారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ గురుపౌర్ణమి పూజలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురువుకి ఘన సన్మానం

**కొత్తకోట జులై 21 ప్రభాతవార్త :** గురుపౌర్ణమి సందర్భంగా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన కరాటే గురువు అబ్దుల్ నబిని శిష్యులు కరాటే మాస్టర్లు జాఫర్ సాదిక్, జి హరీష్ యాదవ్ లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శిష్యులు మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర బ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః అని శ్లోకం చెప్పారు. గురుపూర్ణిమా సందర్భంగా మా కరాటే గురువైన అబ్దుల్ నబీ మాస్టర్ ని శాలువాలతో సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువులను గౌరవించే మన సంప్రదాయం ఎంతో విలువైందని అన్నారు. మాకు కరాటే నేర్పించి సొసైటీ పరిచయం చేసి మమ్మల్ని ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన మా గురువుని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, ఎండి జిలాని పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**చిన్నచింతకుంట,జులై 21 ప్రభాతవార్త :** రక్షణ కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. మండల కేంద్రంలోని ఆరవ వార్డులోని బిసి హాస్టల్ ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు పక్కనుంచి నడిచి వెళ్లాలంటే కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. పక్కనే ఉన్న రోడ్డు గుండా నిత్యం కాలనీ వాసులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. పైగా ట్రాన్స్‌ఫారమ్ తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్నపిల్లలు విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందని దీంతో రోడ్డుగుండా వెళ్లాలనుకునే వారికి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు, కాలనీవాసులు కోరుతున్నారు.



కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

## జూరాల గేట్లు ఎత్తి

# వరదనీటి విడుదల..

### నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

బీచుపల్లి కృష్ణనది వద్ద వరద



**ఇటిక్యాల జులై 21,ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టు నేండి 17 గేట్లు ఎత్తి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు 86 వేల 679 క్యూ సెక్కుల వరద నీటిని అధికారులు వదుదల చేయడంతో బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద కృష్ణానది నీటి ప్రవాహం పెరిగి శ్రీశైలం ప్రాజెక్టు వైపు వరద నీరు ప్రవహిస్తుండగా నది పొడవునా నీటి ప్రవాహం కొనసాగుతుంది.దీంతో బీచుపల్లి కృష్ణానది తీరాన ఉన్న గ్రమాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే నదిలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల లోపలికి వెళ్ళరాదని అలాగే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు కూడా నదిలోకి స్నానాలకు వెళ్ళరాదని నది దగ్గర పుష్కర ఘాటు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రవల్లి తాహసిల్దార్ ధరణిషా ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ .బీచుపల్లి పంచాయతీ కార్యదర్శి రామన్ గౌడ్ భక్తులను ప్రజలను అప్రమత్తం చేసి పలు సూచనలు చేశారు.శనివారం బీచుపల్లి పుష్కర ఘాటు దగ్గరకు వెళ్లి కృష్ణానది నీటి ప్రవాహాన్ని పరిశీలించి పలు జాగ్రత్తలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు .అదేవిధంగా మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో నది తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .అంతేకాక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం ఇటిక్యాల తహసిల్దార్ నరేందర్ ఆర్ఐ భీమ్ సెన్ రావు సిబ్బంది కార్యాలయంలో విధులు నిర్వహించే ముసురుగా కురుస్తున్న వర్షాలపై సమీక్షించి గ్రామాల ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు .పుష్కర ఘాటు నుండి నదిలోకి వెళ్లకుండా ఆలయ సిబ్బంది .గజ ఈతగాళ్లు పోలీస్ సిబ్బంది స్తంభాలకు తాళ్ళను కట్టి ఉంచారు .అంతేకాక కూడా నది వద్ద గత ఈతగాలను అందుబాటులో ఉంచారు .అలాగే ఎస్ఐ వెంకటేష్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది బీచుపల్లి కృష్ణానది పుష్కర్ ఘాటు సమీపంలో పర్యటీస్తూ విధులు నిర్వహిస్తున్నారు .



ప్రవాహాన్ని పర్యవేక్షిస్తున్న ఎస్ఐ సిబ్బంది గజ ఈతగాళ్ళు

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి..

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 21 ప్రభాతవార్త :** అర్హులైన రైతులందరికీ 100% రుణమాఫీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీని తూతూ మంత్రంగా కాకుండా అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులను పరిగణనలోకి తీసుకుని రైతు భరోసా రైతులందరికి ఇవ్వాలని ఆయన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో వందలాది మందికి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో బాధడుతున్నారని ప్రభుత్వం సంచార వైద్యశాల ద్వారా వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్య, వైద్యం వీటిపై అత్యంత శ్రద్ధతో రోగాల బారిన పడుతున్న ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాల బారిన పడి ఇల్లు కూలిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్ మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన ఉదండాపూర్, వల్లూరులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిర్వాసిత గ్రామాలలో ప్రజలను ఆదుకోవాలని ఉదండాపూర్, కరివెన ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బి.చంద్రకాంత్, కడియాల మోహన్, రాజ్‌కుమార్, లక్ష్మయ్య, దీప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

# విద్యకు సువర్ణాధ్యాయం:ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అధికారుల చేత చేయడం జరిగిందని, భవిష్యత్తులో జరిగే ఎలాంటి పదోన్నతులు, బదిలీల విషయంలో మా ప్రమేయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను విధ్వంసం చేసినోళ్లు, తెలంగాణ ఆకాంక్షను దెబ్బతీసి నోళ్ళు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో వివిధ వేదికల ద్వారా అయితే మన ఆకాంక్ష నెరవేర్చుకున్నామో అలాగే ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. విమర్శలు చేస్తే ప్రతి విమర్శను సంతోషంగా స్వాగతిస్తామని, స్వీకరిస్తామని, అధికారికంగా విమర్శలు చేస్తే ఎలాంటి చర్యలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సాంకేతికత పెరిగిందని, భవిష్యత్తులో ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ శిక్షణ ఇప్పించి దృశ్య శ్రావణ ద్వారా నాణ్యమైన విద్యను ప్రతి పాఠశాలలో అందించాలనే సంకల్పంతో మన ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించుకుని, విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేయాలని ఆయన సూచించారు. కనీవిని ఎరుగని రీతిలో 24,600 ఉపాధ్యాయులకు పదోన్నతులు, 68 వేల మంది ఉపాధ్యాయులకు స్థానచలనం చేయడం జరిగిందని ఇది చరిత్ర అని ఆయన స్పష్టం చేశారు. నాయకుడు అనేవాడు హర్షవర్ధన్‌రెడ్డి లాగా ఉండాలని, నాయకత్వం కోసం కాకుండా టీచర్లకు ఉన్న సమస్యలకు పరిష్కారం కోసమే హర్షవర్ధన్ నాయకుడు అయ్యారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, గద్వాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సరితమ్మ, పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, శ్యాంబాబు, రాజేందర్‌రెడ్డి, గట్టు వెంకట్‌రెడ్డి, దూకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అందిస్తే, అధికారులు సహాయ పునరావాస చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నాని ఆమె తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మతులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్లపై నుండి వెళ్లే తీగలు, రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్‌లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**వర్షాలపై కలెక్టర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు ...**

వర్షాల నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.విజయేందిర బోయి తెలిపారు. వర్షాల వలన ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూం నంబర్ 08542 241165కు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విలేజ్ లర్నింగ్ సర్కిల్ ఆధ్వర్యంలో

# విత్తన బంతులు చల్లే కార్యక్రమం

**మక్తల్ టౌన్,జులై 21 ప్రభాతవార్త :** తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా విఎల్‌సి విద్యార్థులతో విత్త బంతులను చల్లించడం జరిగింది. దీని ద్వారా పర్యావరణం, ప్రకృతితో పాటు ఓజోన్ పరిరక్షణ కూడా ఎంతో ఉపయోగకరం. అలాగే ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులను సమాజానికి భాగస్వాములను చేయడం, ప్రకృతిని కాపాడడం జరుగుతుందని అందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు విఎల్‌సి బృందం తెలిపింది. మొక్కల ఎదుగుదలకు వర్షాకాలం చాలా బాగా ఉపయోగపడుతుందని చెట్లను పెంచడం వాటిని సంరక్షించడం పిల్లలతో ఆ బాధ్యతను నిర్వహించడం మా వి ఎల్ సి చేస్తుందని తెలిపారు. కార్యక్రమం మక్తల్ శివారు ఒంపుగడ్డ, సంగంబం డ్యామ్, అలాగే ఉప్పరిపల్లి, రైల్వే కెనాల్ ప్రాంతంలో దాదాపుగా 2 వేల విత్తన బంతులు చల్లినట్లు తెలిపారు. ఈ విత్తన బంతులు అడగగానే మాకు అందించి మేము ఈ కార్యక్రమం నిర్వహించేలా చేసిన బాలప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.



విత్తన బంతులు తయారు చేస్తున్న దృశ్యం



విత్తన బంతులు చల్లుతున్న విద్యార్థులు

## ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**మక్తల్,జులై 21 ప్రభాతవార్త :** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా ఆదివారం బెంగుళూరులోని ఆయన నివాసంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఖర్గేకు వినతి పత్రం అందజేశారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వెల్దండ, జులై 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2006-2007లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకృతి గార్డెన్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు సమావేశమై ఒకరికొకరు పలుకరించుకొని అనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసాచారి, రమేష్, చెన్నయ్య, పద్మ, యాదయ్య, వెంకటయ్య, భాస్కర్‌రావు, పూర్వ విద్యార్థులు ముదిగొండ రమేష్, సమీర్ అహ్మెద్ షేక్(బాబా), దేవేందర్, రవి, మల్లేష్, బాలరాజు, మల్లేష్, శివతో పాటు తదితరులు ఉన్నారు.

## నేడు పాన్‌గల్‌కు మంత్రి జూపల్లి రాక

**పాన్‌గల్ జులై 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాల అదనపు తరగతి గదులు, విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల నిర్మాణ పనులకోసం భూమి పూజ నిర్వహించేందుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు సోమవారం హాజరుకానున్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగా మండలంలోని లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందుకోవాల్సిందిగా తహశీల్దార్ సుభాష్ నాయుడు కోరారు.

## వివాహితురాలు అదృశ్యం



**గోపాల్‌పేట జులై 21 ప్రభాతవార్త :** గోపాల్ పేట మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన మహిళ పానుగంటి పద్మ వయస్సు 24 సంవత్సరాలు కనిపించుట లేని సంఘటన చోటు చేసుకుంది. గోపాల్ పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుద్దారం గ్రామస్తుడైన పానుగంటి శివ శంకర్ తండ్రి చిన్న కృష్ణయ్య చెల్లెలు అయిన పానుగంటి పద్మకు వనపర్తి నివాసి అయిన గంధం రాజుకు మూడు నెలల క్రితం వివాహం జరిపించారు. భార్యాభర్తల మధ్య కొన్ని రోజుల నుంచి తరచూ గొడవలు జరుగుతున్నాయని అమ్మాయి తండ్రి వనపర్తికి వెళ్లి వారం రోజుల కింద తన ఇంటికి తీసుకొని వచ్చాడు, శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయం నుంచి కనిపించడం లేదు అని గోపాల్పేట్ మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయడం జరిగింది, అదృశంమైన మహిళా కోసం దర్యాప్తు చేపడతాం పోలీసులు తెలిపారు.

## గురుపూర్ణిమ సందర్భంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ టౌన్, జులై 21 ప్రభాతవార్త :** గురుపూర్ణిమ సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకుని సతీ సమేతంగా పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. గురుపౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించి స్వామివారికి తులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంప తులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్‌కుమార్, మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.